77152

మనుషులూ_ మమతలూ

ప్రియాగమనంచే రాగరంజితమైన తన సుందర వదనాన్ని కొండచాటు చేసుకుని చిరునవ్వు నవ్వింది సంధ్య. ప్రియురాలి కెమ్మోవిపై నాట్యమాడే మధుర మంద హాసానికి జవాబుగా చిరునవ్వు లొలికిస్తూ త్వరత్వరగ సంధ్యను చేరబోతున్నాడు భాస్కరుడు. పసుల కాపర్ల యీల పాటలు, గూళ్ళకుపోయే పక్షుల కిలకిలారావాలతో కలిసి ఒక విధమైన వింత శబ్దాన్ని కలుగ జేస్తున్నాయి. పచ్చ గడ్డిమోపు నెత్తిన పెట్టుకు వస్తున్న సుందరయ్య ఆలమందలు దాటి చరచరా యింటివైపు నడుస్తున్నాడు. గడ్డిమోపును గాట్లో పడేసి, పెద్దగా నిట్టూ రుస్తూ కుక్కిమంచం మీద కూలబడ్డాడు. తలగుడ్డ తీసి దుమ్ము దులిపి నోట్లోవున్న పొగాకు గాండ్రించి వుమ్మేశాడు.

"తులసమ్మా! పెద్దలోటాడు నీళ్ళ తే తల్లీ!" కుక్కి మంచం కాళ్ళ కట్టు బిగిస్తూ అన్నాడు సుందరయ్య.

"పెద్దన్నొచ్చాడొదినా!" అంటూ వాకిట్లో నుండి అరిచింది తులసి.

‘వాచస్పతి’

ఆ ఇంట ఒక్కగా నొక్క ఆడబిడ్డ. అందరికీ ఇష్టం ఉండదూ మరి? అయినా ఆమే గృహచ్ఛిద్రాలకు కారణమైంది. సర్వనాశనమే సంభవించే సమయమూ ఆసన్నమైంది. సహించగలదా ఆపె? ఆమె ఎన్నుకొన్న మార్గమూ స్త్రీ సహజమైనదే. ఇంతకూ అనుకొన్నది ఒకటి.......

చామనచాయా, నిటారు ముక్కూ, గుండ్రని కళ్ళూ తులసికో ప్రత్యేకాకర్షణ నిస్తాయి. ఇంకా చిన్నతనం, చిలిపితనం వదలలేదని ఆమె ముఖం చూడగానే తెలుస్తుంది. మంచి నీళ్ళలోటా సుందరయ్య చేతిలో పెట్టి, అక్కడే నిల్చుంది. గ్లాసెడు నీళ్ళూ రెండు గుక్కల్లో తాగి పంచనున్న పొగాకు కాడతీసి కొద్దిగా తుంచి నోట్లో వేసుకున్నాడు.

“ఒదినేం జేస్తూందమ్మా” లోటాను తులసి చేతికందిస్తూ అన్నాడు.

“పాలు తీస్తూంది” లోటాను తీసుకుంటూ అంది.

“బుద్ధిలేని మనుషులు. ఎన్నితూర్లు చెప్పాల!” గాండ్రించి ఉమ్మి అన్నాడు సుందరయ్య. తులసి వెళ్ళేందుకు వెనక్కు తిరిగింది.

“ఇదిగో తులసమ్మా! నువ్వన్నా కాస్త బుద్ధిచెప్పకూడదూ? చెవిటోడి చెవిలో శంకూదినట్లు నేను వాగాల్సిందేగాని లెక్కాపక్కా! ఆ కోడెపెయ్య చావడానికా బతకడానికా?”

“అదికాదు పెద్దన్నా! పై ఖర్చుకన్నా వస్తుందిగదా! లేకుంటే ఎలా జరుగుతుంది” నవ్వుతూ అంది తులసి.

“నీకు తెలిసిందంతే! పశువులెక్క రావాలని వుంటేగదూ? పొలం దున్నేవాణ్ణి ఆకష్టం నాకు తెలుస్తుంది? మీకేం దొరసాని ల్లాగ యింట్లో కూర్చుంటారు. ఉండే జత ఎద్దుల్లో ఒకదానికి కాలు విరిగె. మళ్ళీ యింకో యెద్దును కొనాలంటే తేరకవుద్దా? వందలు కుమ్మరించాలి! ముందటి సారట్లేచేసి ముందటి కోడెదూడ ప్రాణం తీశారు. ఛీ! మనిషి జన్మ ఎత్తంగనే సరా?” ఛీత్కారం చేశాడు సుందరయ్య.

ఇంతలో పాలచెంబుతో, సుందరయ్య భార్య సావిత్రమ్మ అక్కడి కొచ్చింది.

“తులసీ! పక్కింటివాళ్ళకు పాలిచ్చిరా” పాలచెంబును తులసి చేతికిస్తూ అంది సావిత్రమ్మ. తులసి కుచ్చుల జడను వయ్యారంగా వూపుకుంటూ పాలచెంబు తీసుకెళ్ళింది.

“తులసమ్మ నెందుకే పంపడం?” తులసి వైపు ఆప్యాయంగా చూస్తూ భార్యతో అన్నాడు సుందరయ్య.

“పక్కింటికే గదూ?”

“అయితే మటుకు” అని పెద్దగా అని, “అమ్మ పోతూపోతూ గుర్తుగా తులసమ్మ నిచ్చిపోయింది” స్వగతంలాగ అనుకొని పంచగుడ్డతో కళ్ళు తుడుచుకొన్నాడు. మరణశయ్యమీద తల్లి చెప్పిన మాట యీనాటికీ తన చెవుల్లో గింగురు మంటూనే వుంది. ఆరోజు తల్లి చెప్పిన మాటలు యిప్పుడు చెప్పినట్లేవుంది.

‘పెద్దోడా! దీన్ని నా ప్రాణంకన్నా ఎక్కువగా సాకావా’ అంది రమణమ్మ కన్నీళ్ళతో తులసిని సుందరయ్య చేతిలో పెట్టేప్పుడు. “ఛా! అదేంటే! తులసి నీకు కూతురైతే నాకు చెల్లెలు గాదూ? నువ్వు లేనంత మాత్రాన తులసమ్మకు లోటు కలుగనిస్తానా?” అని తులసిని తన చేతుల్లోకి తీసుకొని తన కూతురిలాగ సాకాడు ఆనాటినుండీ. తులసి

తన ఆశ — తన జీవితం — అమ్మకు మరో ప్రతిబింబం — ఇది సుందరయ్య అభిప్రాయం.

ఆనాడు తల్లికిచ్చిన మాట ప్రకారమే చెల్లెల్ని గారాబంగా పెంచి పెద్దచేశాడు. శక్తికి మించిన పనైనా పైవూరికి పంపి స్కూలు ఫైనలుదాకా చదువు చెప్పించాడు. తులసిని డాక్టరుగా చూడాలని సుందరయ్య ఆశ. కానీ యింట్లో ఆర్థిక పరిస్థితులెలా వున్నాయో తెలిసిన తులసి చదవగలిగినా చదవలేనని ఖచ్చితంగా చెప్పేసింది. దాంతో సుందరయ్య ఆశ నిరాశయింది.

సంవత్సరంపాటు వెదికి తలకు మించిన సంబంధాన్నొకటి పట్టుకొచ్చాడు. ఊళ్ళో వాళ్ళంతా శక్తికి మించిన పని, మానుకోమన్నారు. పనేవిరా, నా శక్తి మీకేం తెలుసు పొమ్మన్నాడు. రెండెకరాల భూమి అమ్మి చెల్లెలి పెండ్లి చేశాడు. దాంతో సుందరయ్య తమ్ముడు చంద్రయ్య కళ్ళు తెరిచి భూమ్మీద పడ్డాడు! ఇంకమీదట అన్నతో కలిసుంటే నెత్తికి చేతులొస్తాయని గ్రహించి వేరు కాపురం పెట్టాడు. ఇదంతా తోడికోడలి ప్రోత్సాహమే నంటుంది సావిత్రమ్మ! ఏది ఏలాగైనా యింటికి మధ్య గోడ నిలిచింది. ఉన్న ఒక ఎకరానూ చెరో అరెకరా పంచుకున్నారు. ఆనాటినుండీ అన్నకూ తమ్ముడికీ మాటల్లేవు. సుందరయ్య దృష్టిలో తమ్ముడు పశువుకన్నా హీనుడు. తమ్ముడి విషయం మనసులో మెదలగానే ఒళ్ళంతా జలదరించి నట్లయింది. "మనిషిగా పుట్టంగనే సరా?" గొణిగాడు సుందరయ్య తనలో తనే.

"ఇదో బాబు."

సావిత్రమ్మ మాటలతో యీ లోకం లోకి వచ్చిచేరాడు.

"ఎక్కణ్ణుంచే?"

"ఇంకెక్కణ్ణుంచి! తులసమ్మ అత్తారింటి నుంచి."

"ఏవంటా?"

"ఏవుందీ? సారెలూ చీరలూ పెట్టి పంపమనేగా?" దీర్ఘం తీసింది.

సుందరయ్య బాధగా మూలిగాడు. సావిత్రమ్మ హృదయం బావురుమంది. చేతిలో చెంబును వూపుకుంటూ, కూని రాగం తీస్తూ వచ్చింది తులసి.

"ఎదురింటి పిన్నివాళ్ళకు పాలు కావాలంట వదినా!" వదిన ప్రక్కలో కూర్చుంటూ అంది తులసి.

సావిత్రమ్మ భర్తవైపు చూసింది ప్రశ్నార్థకంగా.

"రేపట్నుంచి ఒక్క చుక్క పాలు తీసి వట్టుండాలా" కోపంగా భార్యవైపు చూసి అన్నాడు సుందరయ్య.

మనుషులూ — మమతలూ

"పై ఖర్చుకు డబ్బిస్తే మారాజుగా మానా" నిష్ఠూరంగా అంది సావిత్రమ్మ.

సుందరయ్య ఏ జవాబూ చెప్పలేక వచ్చిన కోపాన్నంతా దిగమింగాడు.

"తులసమ్మా! సంగటి గెరికి క్రింద పెట్టరా!" ఆడుబిడ్డతో అంది సావిత్రమ్మ. తులసి పాలచెంబు తీసుకుని లోపలి కెళ్ళింది.

"ఉగాది యింకెన్నాళ్ళుందేంటి?"

"ఇంకెన్నాళ్ళుంది? వచ్చే బెస్తవారమే."

"సారె పెట్టను ఎంతవుద్దేంటి?"

"వాళ్ళు పెట్టమన్నయ్యన్నీ పెడ్తే నాలు గయిదొందలవుతాయి."

"అబ్బో!"

"మరి ఉగాది సారంటే తేరకవుద్దేంటి?"

"వాడేమన్నా యిస్తాడా?" భార్యవైపు సాలోచనగా చూస్తూ అన్నాడు సుందరయ్య.

"ఇస్తాడు—బండ!"

"నా వక్కడివల్లవుద్దా?"

"ఆ సంగతి ముందే తెలవదూ. నేను మొత్తుకుంటూనే వున్నా— నామాటేమన్నా చెవిలో దూరిందా? రెండెకరాల పొలమమ్మి పెళ్ళి చేశావు. ఇప్పుడా కాస్త అమ్మేసెయ్ సరిపోద్ది!"

"ఏంటే నీ సాధింపు! నా యిష్టం, యిల్లు కూడా అమ్మేస్తా! మధ్యెవరు నన్నడిగేటందుకు? వాడున్నాడేమో కేకెయ్."

సావిత్రమ్మ ముఖమింత చేసుకొని దొడ్లో కెళ్ళి గాటికొయ్య మీదెక్కి తోడి కోడల్ని కేకేసింది.

"ఏవక్కా!" గోడదగ్గరకొచ్చి అడిగింది సరోజిని.

"మీ అయినుండాడా!"

"వూ......"

"వాళ్ళన్న రమ్మంటుండాడని చెప్పు."

"ఎందుకూ?" దీర్ఘంతీసింది సరోజిని.

> ఓ అందాలరాణి కారులో పోతూ వుండగా మధ్యలో ఇంజన్ చెడిపోయింది. ఎంత ప్రయత్నించినా అది కదల్లేదు. ఇంతలో వెనకనేవచ్చి ఆగిన మరో కారు డ్రైవరు అదేపనిగా హారన్ మోగిస్తున్నాడు. ఆమెకు చిరాకెత్తి, వెనకవున్న కారు డ్రైవరుదగ్గర కొచ్చి "చెయ్, మిష్టర్, హారన్ నేను మోగిస్తూంటానుగానీ, నా కారు కొంచెం స్టార్టు చేసిపెట్టు," అన్నది.

"అదేవమ్మో! మన తులసికి ఉగాదిసారె పెట్టొద్దా?"

"ఐతే?" సరోజిని ఏమీ అర్థం కానట్లు చూసింది తోడికోడలి ముఖంలోకి.

సావిత్రమ్మ హృదయం భగభగ మండింది. "ఎంత నంగనాచివే!" అనే మాట నాలిక చివరిదాకా వచ్చిందికానీ, అనలేక పోయింది. అంటే సరోజిని గొంతు ఏ స్థాయి లోనికి లేస్తుందో సావిత్రమ్మకు తెలుసు.

"అదే సరోజా! అంతబరువూ నా ఒక్కరి వల్లే అవుద్దా? చెరి కానంత...." నీళ్ళు నమిలింది సావిత్రమ్మ.

"నేను ముందే చెప్పలా అక్కా! మా వల్ల కాదని. పొలం కాస్త అమ్మి కట్న మిచ్చారు. తినడానికి గింజల్లేక మే మలో లక్ష్మణా! అంటూ అల్లాడుతున్నాము. ఇంకా నందలొందలు తెమ్మంటే మాతాట్లో ఎక్కణ్ణుంచి తెచ్చాము?" కట్టె విరిచి పొయ్యిలో పెట్టినట్లు చెప్పింది సరోజిని. సావిత్రమ్మ ముఖం వెలవెల పోయింది.

"అదేదో వాళ్ళే మాట్లాడుకుంటారు. చంద్రయ్యను రమ్మను."

"తలకు మించిన పనెవరు పెట్టుకో మన్నారు?" దెప్పి పొడిచింది సరోజిని.

"అయితే మీ బావదే తప్పంటావు?"

"ముమ్మాటికీ! లేకుంటే మనమెంత? మన తాహతెంత? ఎవరి గొంతులు నులమాలని యీ పని? మీకేం తల్లీ! మగపిల్లలుగల మహారాజులు. ఆడపిల్లలు గలవాళ్ళం! మమ్మల్నేం చెయ్యాలనుకున్నారు? మా గొంతులు కొయ్యాలనేకదూ?" అరున్నర స్థాయిలో గొంతెత్తింది సరోజిని.

ఆరు నెల్లనుండీ, పొలం అమ్మి కట్నమిచ్చి నందుకు గానూ భర్తను సాధిస్తూనే వుంది సావిత్రమ్మ. అడగ వలసిన మాటలన్నీ అడిగింది. కానీ ఆ మాటే యిప్పుడు తోడికోడలంటే ఓర్చుకోలేక పోయింది. మానవ ప్రకృతిలో యిదో చిత్రమైన విషయం. మన కాత్మీయులుగా వుండే వాళ్ళను మనం ఎన్నైనా అంటాము. కానీ యితరులు ఆ తప్పును వేలెట్టి చూపితే మన మోర్చుకోలేము. వాళ్ళతో పోట్లాడ తాము. ఆ పనే చేసింది సావిత్రమ్మ.

"అవునే! మీ గొంతుకోసి యేం బాగు పడ్డామని! పిసినారి కెట్టొచ్చాయే సాడు మాటలు! ఎంత చేస్తే ఏం? యిశ్వాస ముండొద్దా?"

"అవును మేం యిశ్వాసం లేని కుక్కలమే! ఇంక ఆ బానెడుకూడా అమ్ముకుని నోట్లో మట్టి కొట్టుకోవాల్సిందే!" చేతులు త్రిప్పుతూ అంది సరోజిని.

"నీ బిడ్డయితే అప్పుతెచ్చి పెట్టవూ? అసలా పిల్ల సోదంటేనే నీకు గిట్టకపోయే!"

"ఓయబ్బో! అంత ప్రేమగల దానివి నువ్వే పెట్టుకోరాదూ!"

సావిత్రమ్మ హృదయంలో మంటలురేగాయి!

"పెద్దొదినా!" తులసి సావిత్రమ్మ చెయ్యి పట్టుకొని బాధగా అంది.

సావిత్రమ్మ ఆడబిడ్డ కళ్లల్లోకి చూచింది. విశాలమైన తులసి కళ్లు తడిగా వున్నాయి. సావిత్రమ్మ గుండె ఆర్ద్రతతో నీరయిపోయింది.

"తులసమ్మా!"

"ఇంకరా! పెద్దొదినా!"

"దాని నోరు చూడు ఎట్ట వడ్తోందో!"

"ఏం మాటలొదినా!"

ఉస్సురు మంటూ వచ్చి అరుగుమీద కూలబడింది సావిత్రమ్మ. దీనవదనంతో తులసి వాకిట్లో నిల్చుంది.

"సందె దీపం పెట్టమ్మా!"

తులసి లోపలికెళ్లింది.

"ఏ వయింది?"

"ఏ మవుద్ది?"

"వాళ్లేడూ?"

"వుంటే యేం? భార్య మాటకు జవదాటాడా? అందరూ నీలాగే వుంటారేంటి?"

"సర్లే! అసలు సంగతేంటో ఏడ్వు!"

"ఉన్నమాటంటే ఉండూరచ్చి రాలేదులే" నిష్ఠూరంగా అంది సావిత్రమ్మ.

"ఛీ! దరిద్రపు గొట్టు!. . ." అని చివాల్న లేచి పైగుడ్డ తీసుకొని వెళ్లిపోయాడు.

"ఇప్పుడెక్కడికి పెద్దన్న పోతున్నాడు?" అప్పడే దీపం పెట్టి వచ్చిన తులసి, సావిత్రమ్మ వైపు చూచి అంది.

"ఏం మనుషులో!" నిట్టూరుస్తూ పైట చెరగు అరుగుమీద పరచుకొని నడుం వాల్చింది సావిత్రమ్మ.

"ఎక్కడి కొదినా?" తన ప్రశ్నకు జవాబు రాకపోవడంచే మరల అడిగింది తులసి.

"ఏడకో మరి! డబ్బు సంపాద్దూ?"

తులసి వదినప్రక్కలో కూర్చుంది.

"కాదొదినా? ఇప్పుడవన్నీ పెట్టకుంటే ఏం?"

"అదేం మాట తులసీ! ఇప్పుడు పెట్టకుంటే ఇంకెప్పుడు పెడ్తాము? నువ్వు సంతోషంగా పోతే మా కదే చాలు."

"మీ రింత కష్టపడ్తేగానీ నాకు సంతోషం కలగదేంటొదినా?" తులసి గొంతు కొద్దిగా జీరపోయింది. సావిత్రమ్మ ఆడబిడ్డ వైపు విచిత్రంగా చూచింది.

"చూడు తులసమ్మా! నిన్ను బిడ్డలాగ పెంచాము. మాకో బిడ్డుంటే మేం పెట్టకోమా?"

"అది వేరొదినా? కానీ నే నిప్పుడెవ్వరి దాన్నీ కాదు." తులసి కళ్లల్లో నీళ్లు ఎంత ఆపుకుందామన్నా ఆగకుండా చెంపల మీదుగా పరుగులెత్తాయి.

"ఛా! ఛా! సందెవేళ కంట్లో నీళ్లు పెట్టొచ్చా ఇప్పుడేమయిందని తులసమ్మా!"

"నా వల్లనే కదా యీ కుటుంబం చీలిపోయింది. మీ రెప్పుడూ పోట్లాడుకొనేది నా కొరకే కదా వదినా! పెద్దన్న ఇప్పుడా వున్న నాలుగు సెంట్లుగూడా అమ్మాలని చూడ్తం లేదూ?" తులసిలో ఆవేశం జాస్తి. హృదయం ఉద్వేగంతో వూగిసలాడింది. ఆమె మనోప్రవృత్తే వేరు. తను యితరులకోసం కష్టపడొచ్చుగానీ తనకొర కితర్లు ఏమాత్రం కష్టపడరాదు. తులసి భావాలే వేరు. ఇంట్లో ఎవ్వరూ ఆమెను సరిగ్గా అర్థంచేసుకోలేదు—అర్థంచేసుకోనుగూడా ఎవ్వరూ ప్రయత్నించలేదు. బహుశా ప్రయత్నించినా ఫలితం దక్కేది కాదేమో! అనురాగంతో, ఆనాయకత్వంతో, మనోజ్ఞ మందహాసంతో, తన సర్వస్వాన్ని అర్పణచేసుకొనే అందాల సుమబాల—తులసి!

"నీకెట్ట తెలుసు తులసమ్మా పెద్దన్న పొలమమ్ముతాడని?"

"వెంకయ్య తాత చెప్పాడులే! నాకంతా తెలుసొదినా? నా కళ్ళెందుకు కప్పుతావు?" దోసిట్లో ముఖం పెట్టుకొంది తులసి.

సావిత్రమ్మ కంగారుగా లేచి కూర్చుంది.

"ఇదిగో, నీకు పిచ్చేమన్నా పట్టిందా? మా ఏతలేందో మేం పడ్తాం చిన్న పిల్లవు. ఇదంతా నీకెందుకు? నిన్ను చీటికి మాటికి వాళ్లు సావన పెడ్తుంటే మా మనసు లెట్టుంటయ్యి తులసమ్మా?"

"అంటే అంటార్లే! పొలం అమ్మద్దొదినా!" కళ్ల నీళ్లు పైట చెరగుతో తుడుచుకుంటూ అంది తులసి.

సావిత్రమ్మ కళ్లల్లో బాధ సుడులు తిరిగింది.

"నీ అన్నా ఒదినా లేరనుకున్నావా?"

"అది కాదొదినా...." ఏదో చెప్పాలనుకున్న తులసి యింక చెప్పలేక పోయింది. హృదయంలో రేగిన దుఃఖాగ్నిజ్వాలలు గొంతును కాల్చేశాయి.

"సరే! లెగు అన్నం తిందువు."

తులసి తల అడ్డంగా తిప్పింది.

"ఏం?"

"పెద్దన్నను రానీ."

"ఆయ వేజాం కొస్తాడో?"

తులసి లేవలేదు. సావిత్రమ్మ తనలో తనే అన్నా చెల్లెలి రాగబంధానికి సన్నగా నవ్వుకుని పిల్లల కన్నం పెట్టేందుకు లోపలి కెళ్లింది. తులసి తల్లో ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయి. చిన్నన్న తనంటే ఎంత ప్రేమగా వుండే వాడు. ఇప్పుడు తనవల్ల యింత ఖర్చయిందనేగా తనతో మాట్లాడ్డమే మానుకున్నాడు. ఎంతలో ఎంత మారిపోతారు మనుషులు! చిన్నొదిన మటుకూ తన్నెంత ఆదరంతో చూసేది. ఇప్పుడా మమతలూ మమకారాలూ ఏమైపోయాయో! తులసి కళ్లల్లో నీళ్లు నిండాయి. బాధగా కళ్లు మూసుకుంది.

"తులసమ్మా! నిదరపోతుండావా?" పశువులకు గడ్డివేస్తూ అడిగింది సావిత్రమ్మ.

తులసి జవాబుగా తల ఆడించింది. తల ఆలోచనలతో బరువయింది. అయినా ఆలోచనలు ఆగిపోలేదు. తులసి ఏమిటేమిటో పిచ్చిపిచ్చిగా ఆలోచిస్తూనే వుంది. డబ్బే మానవ జీవితానికి పరమ లక్ష్యమా? జీవితంలో చేయగల్గిందల్లా ధనసంపాదనేనా? అనురాగాలకూ, ఆప్యాయాలకూ డబ్బుదగ్గర చోటులేదా? సనా పెద్దన్న చేసిన పని ఏం సబబుగా వుందని? తన సుఖంకోసం, సంతోషంకోసం యింతమంది కష్టపడాల్నా? అప్పటిగ్గానీ, తనమీద ప్రేమవున్నట్లు తెలీదా? డబ్బుతో పనిలేని ప్రపంచమేదన్నా ఒకటుంటే! అదే గాబోలు స్వర్గం! పూర్ణిమ చంద్రుడు గబగబా పైకి ఎగబ్రాకుతున్నాడు. చంద్రుడి వైపు చూస్తూ చూస్తూ తులసి కళ్లు మూసుకుంది.

* * * *

మసక చీకటి. పక్షుల కిలకిలారావాలు ముచ్చటగా వినిపిస్తున్నాయి. ఆకాశంలో అక్కడక్కడా మబ్బు కన్నెలు, సుందర నీలాభ్రం అంతా మాదే అన్నట్లు సవిలాసంగా నాట్యం చేస్తు

ఒక పశువుల డాక్టరుకు వచ్చిన ఉత్తరంలో ఇలా ఉంది:

"అయ్యా నా పెంపుడు కుక్క, అందులో సీమకుక్క, అన్నం, నీళ్ళు మానేసింది. కదిలించినా కదలదు, కళ్ళు మాత్రం తెరుస్తూ, మూస్తూ వుంటుంది.. ఈ జబ్బు ఏమంటారూ?"

"అది చచ్చిపోయినట్లే, ఆవతం పారెయ్యండి?" అని జవాబు వ్రాశాడు ఆ డాక్టరు.

ఒకవారం రోజులకు అదే కుక్కను తీసుకొని డాక్టరు దగ్గరకొచ్చాడు ఆ కుక్క యజమాని.

"నే ఉత్తరం వ్రాశాను అందలే?" అన్నాడు డాక్టరు.

"అందింది సార్. ఇదిగో ఆకుక్క."

"అది చచ్చిపోయినట్లే. ఒకసారి చచ్చినదానికి నేను వైద్యంచేసే అలవాటు లేదు" అన్నాడు తాపీగా డాక్టరు.

న్నాయి. చల్లని గాలి హృదయానికి హాయిగా వుంది. ఏ యింట్లో నుండి చూచినా 'సుయ్' 'సుయ్' మనే పాలు పితికే వ్వడి, కవ్వంచేసే కలకల ధ్వనంలో కలిసి మరో వింత శబ్దాన్ని కలుగజేస్తున్నది.

సావిత్రమ్మ కాస్త ఆలస్యంగా లేచినందుకు తనలో తనే గొణుక్కుంటూ మజ్జిగ చిలక సాగింది. మజ్జిగలో నీళ్లు పోసేందుకు తులసి తేడుకొస్తుందని తులసిని కేకేసింది సావిత్రమ్మ.

"ఇంత ప్రొద్దెక్కినా యీ పిల్లకు మెల కువ రాదేమబ్బా!" వ్యగతంలా అనుకుంది సావిత్రమ్మ.

"తులసమ్మా! బారెడు పొద్దయింది లే!"

ఇంతలో సావిత్రమ్మ చిన్న కొడుకు 'చిట్టి' అక్కడకొచ్చాడు.

"అమ్మా! వెన్నబెట్టే!" చెయ్యి చాపి అడిగాడు.

"వెన్నంతా యిప్పుడు తింటే పండక్కు అప్పచ్చులు కాల్చుకోవద్దట్రా!"

వాడు రాగం తీశాడు.

"వర్లే! తులసత్తను లేపుకు రా పెద్దా."

ఒక్క పరుగులో వెళ్ళొచ్చాడు.

"తులసత్తే! లేచిందమ్మా!"

"అయితే పిల్చుకు రా!"

"ముందు ... పెట్టు.... వూ..."

"యింద."

"తులసత్తే! లేదమ్మా!" వెన్నతింటూ చెప్పాడు.

"దొడ్లో చూడ్రా!"

వాడు మళ్లీ వచ్చి లేదన్నాడు.

సావిత్రమ్మ ఆలోచనలో పడింది. తను లేచే టప్పుడు తులసి మంచం వైపు చూడలేదు. అప్పటికి లేచిందో లేదో? తాడూ కుండా తీసు కుని ఆలోచిస్తూ బావిదగ్గర కెళ్లింది. తులసి రెండు పేటల బంగారు గొలుసు బావిగట్టు నుంది. ఏమిటి దీనర్థం? సావిత్రమ్మ గుండె గుబిల్లు మంది.

"కొంప కూలిందయ్యో!" గావుకేక పెట్టింది సావిత్రమ్మ.

పాలు పితుకుతున్న సుందరయ్య ఒక్క పరుగులో బావి దగ్గరకు చేరుకున్నాడు.

"ఏమైందే........" సుందరయ్య గొంతు వణికింది.

"మన బంగారు తల్లయ్యో! యింకెక్క డుంది దేవుడా!" సావిత్రమ్మ గుండె బాదు కుంటూ అంది. సుందరయ్య చటుక్కున బావిలోకి దూకాడు. సావిత్రమ్మ అరుపుతో నలుగురూ అక్కడకు చేరారు. ఐదు నిమి షాల్లో తులసిని బయటకు తీశారు. ఇంత గోల జరిగినా సరోజిని మటుకు రాలేదు గానీ, చంద్రయ్య పరుగెత్తుకుంటూ వచ్చాడు.

మనుషులూ – మమతలూ

అప్పటికే తులసిని హాస్పిటలుకు తీసికెళ్ళారు.

"ఏమైంది వొదినా!" చంద్రయ్య ఆతృతగా అడిగాడు.

సావిత్రమ్మ హృదయం మండిపోతూంది. తులసి యీ అఘాయిత్యానికి కారకులు తోడి కోడలూ మరిదేనని ఆమె పూర్తి నమ్మకం. మరిది కంటికి కనబడగానే ఆమె శోకమంతా కోపంలోకి మారింది. దాంతో మరిదిమీదికి కస్సుమని తాచుపాములాగ లేచింది. వదిన ఎంత కోపంగా వుందో తెలుసుకొన్న చంద్రయ్య చల్లగా అక్కణ్ణుండి తప్పుకున్నాడు. అయినా సావిత్రమ్మ అంతటితో ఆగలేదు. మరిదినీ, తోడి కోడల్ని కలిపి శాపనార్థాలు పెట్టసాగింది. ఇక సరోజిని యింట్లో కూర్చోలేకపోయింది.

"ఏమమ్మో! నీ పెద్దతనముంటే నీదగ్గ రుంటుందిగానీ! ఎవ్వరిమీద చూపిస్తే...."

"సిగ్గులేందానా! మాట్టాడానికి నోరెట్టాగ సిందే. నిండు ప్రాణం తీసుకుంటివే! రాక్షసీ! యింకెంత మందిని చంపేందుకు బతు కున్నావో!"

సరోజిని ముఖం వెల వెలపోయింది. ఎలాగో తమాయించుకుని సమాధాన మిచ్చేందుకు తయారయింది గానీ యింతలో వాకిటిముందు బండి ఆగడం, బండిలోనుండి తులసిని తీసుకు రావడం జరిగింది. దాంతో సరోజిని నోటికి తాళం పడింది. అప్పుడు తులసిని చూడకుండా వెళ్తే బాగుండదని తులసి మంచం దగ్గరగా వెళ్ళి నిల్చుంది. తులసి నుదురుమీద తగిలిన దెబ్బ తన నుదురుమీదే తగిలినట్లు విలవిల్లా డింది సావిత్రమ్మ. తులసి కళ్ళెత్తి నాలుగు వైపులా చూసింది.

"గోదేవిలాంటి దానిని నీ కెంత కష్టం మొచ్చిందే తల్లీ" పైట చెంగుతో కళ్ళొత్తు కుంటూ అంది సావిత్రమ్మ. సరోజిని చుర చుర చూసింది తోడికోడలి వైపు.

> ఒక సైనిక కళాశాలలో, ఆయుధాలు లేకుండా యుద్ధం చేసే మార్గాన్ని గురించి పెద్ద ఉపన్యాసం యిస్తున్నాడు కమాండర్. అంతా చెప్పి ఇలా ప్రశ్నించాడు!
>
> "ఎవరైనా కత్తి తీసుకొని నీపైకి వచ్చాడనుకో. నీదగ్గర ఏ ఆయుధమూ లేదు. అప్పుడేం చేస్తావు?"
>
> విన్నదంతా మర్చిపోయిన కాడెట్ "కత్తి చిన్నదా, పెద్దదా సార్" అని అడిగాడు.

"కూర్చో చిన్నాదినా!" కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా హీనస్వరంతో అంది తులసి. సరోజిని హృదయంలో చెయ్యిపెట్టి దేవి నట్లయింది. అంతకన్నా క్రూరమైన శిక్ష మరొకటి లేదన్నట్టు బాధపడింది. తులసితో మాట్లాడ్డానికి ప్రయత్నించింది కానీ మాట్లాడ్లేకపోయింది.

తులసి కళ్ళనుండి నీళ్ళు కారుతూనే వున్నాయి. గుంజ నానుకుని కూర్చున్న సుందరయ్య యిక ఓర్చుకోలేకపోయాడు.

"తులసమ్మా! ఎందు కేడ్చేది? పెద్దన్న చచ్చిపొయ్యా డనుకున్నావా?"

తులసి రెండు చేతులతో ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

సరోజిని భారహృదయంతో తులసి మంచం దగ్గరగా నడిచింది.

అరుగుమీద కూర్చునున్న చంద్రయ్య కృంగిపోయాడు. తులసి ఎందు కేడుస్తుందో చంద్రయ్యకు తెలుసుగానీ తను వెళ్ళి ముఖం చూపలేడు. రెండు చేతుల్లో ముఖం పెట్టు కుని ఆలోచనలో పడ్డాడు చంద్రయ్య. సరోజిని తులసిని పలకరించి వెళ్ళిపోయింది. చంద్రయ్య వెళ్లేందుకు లేచి నిలబడ్డాడు. తులసి అంతా గమనిస్తూనే వుంది.

"పెద్దన్నా! చిన్నన్నను పిలు" గద్గద కంఠంతో అంది తులసి.

సుందరయ్య తమ్ముణ్ణి పిలవలేదు.

"చంద్రయ్యా! తులసమ్మ పిలుస్తుందిరా." సావిత్రమ్మ వెళ్తున్న మరిదిని కేకేసింది. చంద్రయ్య వెనక్కు తిరిగొచ్చాడు. తులసి కూర్చోమన్నట్లు సైగ చేసింది. చంద్రయ్య కింద కూలబడ్డాడు. సుందరయ్య చివాల్న లేచి వెళ్ళిపోయాడు! తులసి కళ్ళల్లోని బాధ వర్ణించడానికి వీల్లేదు.

"పెద్దన్నెప్పుడూ యింతే!" వదినవైపు చూస్తూ అంది తులసి. సావిత్రమ్మ జవాబుగా చిరునవ్వు నవ్వింది.

"అన్నకు నామీద కోపం" చంద్రయ్య నిష్ఠూరంగా అన్నాడు. దానికి సావిత్రమ్మా తులసీ మౌనంగానే వుండిపోయారు.

"సాయంత్రం డబ్బు తెచ్చిస్తా నొదినా! తులసమ్మ కేకొరతా లేకుండా సారె పెట్టాలి." సావిత్రమ్మ మౌనంగా తలూపింది. తులసి భారంగా నిట్టూర్చింది.

* * * *

మబ్బు కన్నెలతో సవిలాసంగా ఆటలాడు తున్నాడు ఉదయభాస్కరుడు. పశుల కాపర్లు యాలపాటలు పాడుకుంటూ ఆలమందలను తోలుకుపోతున్నారు పచ్చిక బయళ్ళకు.

రెండెడ్ల బండిలో కూర్చుని తులసిని కేకేశాడు చంద్రయ్య.

[illegible]

[illegible]

[illegible]

[illegible]